జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 28 | మే | 2026 ◆ పేజీలు : 5



# సైబర్ నేరాలపై 1930 సమాచారం ఇవ్వండి డి.ఎస్.పి ఫణీంద్ర

- సాయిస్ఫూర్తిలో సైబర్ నేరాలపై అవగాహన



**సత్తుపల్లి మే27(ప్రజా జ్యోతి)** సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధి లోని గంగారం గ్రామంలో గల సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ అటానమస్ కాలేజీ లో ఎన్సిసి విద్యార్థులకు

మిగతా 2 లో...



# రాబోయే విద్యా సంవత్సరానికి గురుకులాలు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలి

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- గురుకుల పాఠశాలల్లో ప్రతి సీటు భర్తీ కావాలి
- నిర్లక్ష్యానికి తావులేదు
- సీట్లు భర్తీ కాని పాఠశాలలపై ప్రత్యేక అధ్యయనం చేసి సమస్యలు పరిష్కరించాలి
- ప్రతి రెసిడెన్షియల్ స్కూల్ కు జిల్లా అధికారిని ఇన్ చార్జిగా నియమించాలి
- వైద్యులు ప్రతి నెల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించాలి
- పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు విద్యార్థులకు సకాలంలో అందించాలి
- గురుకుల స్వంత భవనాల్లో సోలార్ ప్యానెల్ ల ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలి
- గురుకుల, సంక్షేమ వసతి విద్యాసంస్థలపై సమీక్షించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** రాబోయే విద్యా సంవత్సరానికి గురుకులాలు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంబంధిత అధికారులకు సూచించారు.కలెక్టరేట్ లో బుధవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టీ విక్రమార్క జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సంబంధిత అధికారులతో కలిసి గురుకుల, సంక్షేమ వసతి విద్యాసంస్థలపై సమీక్షించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ జిల్లాలో ప్రతి సంవత్సరం గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సీట్లు పూర్తిగా భర్తీ కాని రెసిడెన్షియల్ పాఠశాలలపై ప్రత్యేకంగా అధ్యయనం చేసి కారణాలు

మిగతా 2 లో...



2 లో..

# నిరుపేదల పెన్నిధి, చిన్నపిల్లల ఆరాధ్య దైవం

## డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్

వైద్య రంగంలో తలమానికంగా నిలుస్తూ, భక్తి మార్గంలో నడుస్తూ,యువతకు ఆదర్శంగా నిలుస్తున్న ప్రముఖ పీడియాట్రీషియన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ సమాజంలో అందరితో మమేకమై ఒక విశిష్టమైన గుర్తింపును సంపాదించుకున్నారు. ఆయన సారథ్యంలో నడుస్తున్న చిల్డ్రన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నేడు నిరుపేద కుటుంబాలకు ఒక కొండంత అండగా మారింది.

- ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి

# హైడ్రాలిక్, ఎలక్ట్రో - మెకానికల్ వెహికల్ లిఫ్టర్ ను ప్రారంభించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** పోలీసు వాహనాల నిర్వహణను మెరుగుపరచడానికి,మరమ్మతులను వేగవంతం చేయడానికి యంటి సెక్షన్ వర్క్ షాప్ లో ఏర్పాటు చేసిన హైడ్రాలిక్, ఎలక్ట్రో – మెకానికల్ వెహికల్ లిఫ్టర్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు.పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు నిరంతరం రోడ్లపై తిరగడం వల్ల వచ్చే

మిగతా 2 లో...





# మహిళల ఆర్థిక స్వావలంబనకు సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు ఆదర్శం...

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

- దేశంలోనే తొలిసారిగా మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్ ఏర్పాటు
- మహిళలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు
- బోనకల్ మండలంలోని అన్ని గ్రామాలకు పైలట్ ప్రాజెక్టు క్రింద సోలార్ విద్యుత్ సరఫరా
- పంట అవశేషాలను కాల్చితే చట్టప్రకారం చర్యలు
- ఎర్రుపాలెం మండలంలో సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభించి, పెట్రోల్ బంకు కు భూమి పూజ చేసిన డిప్యూటీ సీఎం

**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి:** మహిళల ఆర్థిక స్వావలంబన కోసం మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.బుధవారం ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామంలో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ సీఎస్ దాన కిషోర్, ఎన్ పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, సెర్ఫ్ సీఈఓ దివ్యా దేవరాజన్, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పర్యటించిన డిప్యూటీ సీఎం వెంకటాపురంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో 2 కోట్ల 84 లక్షలతో ఏర్పాటు చేసిన 1 మెగా వాట్ సోలార్ విద్యుత్

మిగతా 2 లో...

# డీలర్లు చట్టాలకు లోబడి వ్యాపారం చేయాలి

- మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయచంద్ర
- చింతకాని ఎస్సై వీరేందర్





**చింతకాని మే27 ప్రజాజ్యోతి ప్రతినిధి** : డీలర్లు అందరూ విత్తన చట్టం పురుగుమందుల చట్టం ఎరువుల చట్టం లకు లోబడి వ్యాపారం చేయాలని డీలర్లకు సూచించారు. నాగులవంచ రైతు వేదికలో చింతకాని మరియు బోనకల్ మండలాల ఇన్పుట్ డీలర్లకు సమావేశం నిర్వహించారు.వానాకాలం సమీపిస్తున్న సందర్భంగా డీలర్లు అందరూ విత్తనాలను మంచి కంపెనీల నుంచి తెప్పించి రైతులకు అమ్మాలని దానికి సంబంధించిన ఇన్వాయిసులు ప్రిన్సిపాల్ సర్టిఫికెట్లు మరియు గ్రో అవుట్ రిజల్ట్స్ దగ్గర పెట్టుకోవాలని స్టాక్ రిజిస్టర్ లను ప్రతిరోజు అప్డేట్ చేయాలని డీలర్లకు సూచించారు. రైతుల ప్రయోజనార్థం రైతులకు అమ్మేటువంటి విత్తనాల గుణగణాలను రైతులకు వివరించాలని మరియు రైతులకు సరియైన రీతిలో గైడెన్స్ ఇవ్వాలని కోరారు. ప్రతి నెల 5వ తారీఖున ఫ్యామిలీలో విత్తన స్టాక్ రిపోర్టును అప్డేట్ చేయాలని ఏడిఏ డీలర్లకు ఆదేశించారు. ఎరువులకు సంబంధించిన ఓ ఫార్మ్లను లైసెన్స్ లో పొందుపరచుకోవాలని మరియు పురుగుమందులకు సంబంధించిన ప్రిన్సిపాల్ సర్టిఫికెట్లు లైసెన్స్ లో పొందుపరచుకోవాలని డీలర్లను ఆదేశించారు.ఎక్స్పైర్ స్టాక్ ఉన్నట్లయితే సపరేట్గా ఉంచి ఎక్స్పైర్ స్టాక్ నాట్ ఫర్ సేల్ అని బోర్డు పెట్టాలని డీలర్లకు సూచించారు.లైసెన్సులను కనిపించే విధంగా డిస్ప్లే చేయాలని మరియు స్టాక్ బోర్డులను ప్రతిరోజు అప్డేట్ చేయాలని తెలిపారు.రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎరువులను పురుగుమందులను మాత్రమే సరఫరా చేయాలని ఎవరైనా నిబంధనలను అతిక్రమించినట్లయితే వారి మీద చర్యలు తీసుకోబడుదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చింతకాని ఎఒ సోములపల్లి మానస, బోనకల్ ఏవో పసునూరి వినయ్ కుమార్, ఎఈఒ కళ్యాణి , తేజ పాల్గొన్నారు.

# తీర్లపురం గ్రామంలో ఈదురుగాలుల బీభత్సం

- తెగి పడ్డ కరెంటు తీగలు వాహనాల రాకపోకలకు ఇబ్బందులు



**చింతకాని మే27 ప్రజాజ్యోతి ప్రతినిధి** :మండల పరిధిలో తిర్లాపురం గ్రామం నుండి నామవరం వెళ్లే రోడ్డుకు ఈదురుగాలుల బీభత్సం–కరెంటు పోల్స్ కు ఉన్న తీగలు తెగి రోడ్డు మీద పడటంవల్ల వాహనాలకు రాకపోకలు అంతరాయం కలిగినది.రోడ్లు ఇరువైపులా ఉన్న భారీ చెట్లు విరిగి రోడ్డు మీద అడ్డంగా పడి ఉన్నాయి.దీనితో తిర్లాపురం గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.ఈదురుగాలుల వల్ల విద్యుత్ తీగలు తెగి రోడ్లపై పడటం అత్యంత ప్రమాదకరం. ఇలాంటి పరిస్థితిలో ప్రాణాపాయం జరగకుండా ఉండటానికి తక్షణమే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు లియపరిచారు.తిర్లాపురం ముందు జాగ్రత్త చర్యలు తెగిపడిన విద్యుత్ తీగలకు, కరెంటు స్తంభాలకు కనీసం 10 మీటర్ల దూరంలో ఉండాలి.అవి కరెంట్ లేని తీగల్లా అనిపించినా,ప్రమాదకరమైన లైవ్ వైర్లు కావొచ్చు.నీటిలో నడవొద్దు రోడ్లపై నీరు నిలిచి ఉంటే, కరెంటు ప్రసరించే అవకాశం ఎక్కువ కాబట్టి ఆ ప్రాంతాల్లో అడుగు పెట్టవద్దు.వాహనదారులు మీరు ప్రయాణిస్తుంటే ఆ ప్రాంతానికి దూరంగా వాహనాన్ని నిలిపివేయండి. కరెంటు తీగలు మీ వాహనం మీద పడితే లోపల కూర్చోవడం సురక్షితం.కిందికి దూకడానికి ప్రయత్నించవద్దు.సహాయం కోసం అత్యవసర సహాయం,విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కోసం సంబంధిత విద్యుత్ బోర్డు అధికారులను లేదా స్థానిక విపత్తు నిర్వహణ బృందాలను సంప్రదించాలి.మీకు తెలియపరుస్తున్నాను.తిర్లాపురం గ్రామ సర్పంచ్

# ఖమ్మం ఎస్ ఎస్ ఆప్టికల్స్‌లో ఉచిత కంటి పరీక్షలు

- రాయితీ ధరలకే కళ్లద్దాలు
- పొడగంటి శ్రీనివాస్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగర ప్రజల కంటి ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా కాలవద్దు ప్రాంతంలోని ఎస్ ఎస్ ఆప్టికల్స్ అధినేత ఒక ప్రకటన చేశారు.ప్రజలందరికీ అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడుతున్నాయని ఆయన తెలిపారు.ప్రపంచాన్ని సరికొత్త వెలుగులో చూసేలా, ప్రతి ఒక్కరికీ స్పష్టమైన చూపును అందించడమే మా ధ్యేయం అనుభవజ్ఞులైన నిపుణులచే కంటి పరీక్షలు పూర్తి చేసిన అనంతరం, చూపు లోపాలకు తగినట్లుగా ఖచ్చితమైన రీతిలో కళ్లజోళ్లు తయారుచేసి ఇవ్వబడతాయి.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, కళ్లకు సంపూర్ణ రక్షణ, చలవను ఇచ్చే సన్ గ్లాసెస్ (చలువ అద్దాలు) సరికొత్త డిజైన్లలో ఇక్కడ అందుబాటులో ఉంచారు.యువతను, అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునేలా మార్కెట్లో ట్రెండ్‌గా ఉన్న మోడ్రన్ ఫ్రేములు,బ్రాండెడ్ అద్దాలు ఇక్కడ కొలువుదీరాయి.కంటి పరీక్షలు ఉచితంగా చేయడంతో పాటు,అన్ని రకాల కళ్లద్దాలను,ఫ్రేములను అత్యంత సరసమైన, నాణ్యమైన ధరలకే అందిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.నాణ్యతతో కూడిన సేవలను,సరసమైన ధరలకే అందిస్తూ ఎస్ ఎస్ ఆప్టికల్స్ ఖమ్మం ప్రజల నమ్మకాన్ని చూరగొంటోందని హర్షం వ్యక్తం చేశారు.ఈ సువర్ణ అవకాశాన్ని ఖమ్మం నగర,చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సంప్రదించాల్సిన చిరునామా:రంగనాయకుల గుడి, బ్రహ్మంగారి గుడి దగ్గర,గ్యాస్ గోడౌన్ ప్రక్కన, కాలవద్దు, ఖమ్మం. మరిన్ని వివరాలకు 9010630674 ఫోన్ నెంబర్‌లో సంప్రదించండి.

# పంట వ్యర్థాల కాల్చివేతతో నేల సారానికి ముప్పు

- రైతులకు అవగాహన కల్పించిన అధికారులు"





**వేంసూరు,మే27 ప్రజాజ్యోతి** పంట వ్యర్థాలను కాల్చడం వల్ల నేల ఆరోగ్యం, పర్యావరణంపై తీవ్ర ప్రభావాలు పడతాయని మండల వ్యవసాయాధికారి పచ్చల రామ్మోహన్ రావు రైతులకు సూచించారు. ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని అమ్మపాలెం,వేంసూరు గ్రామాలలో గల రైతువేదిక సమావేశ మందిరంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఈ మేరకు రైతులకు వివరించారు.సర్పంచ్ మహమ్మద్ ఫక్రుద్దీన్ మాట్లాడుతూ పంట అవశేషాలను కాల్చడం వల్ల భూమి సారవంతత తగ్గిపోవడంతో పాటు వాయు కాలుష్యం పెరుగుతుందని తెలిపారు. పంట వ్యర్థాలను కాల్చిన రైతులపై ప్రభుత్వం జరిమానాలు కూడా విధించే అవకాశముందని హెచ్చరించారు.ఏవో రామ్మోహన్ మాట్లాడుతూ వరి, గోధుమ, మొక్కజొన్న వంటి పంటల కోత అనంతరం పొలాల్లో మిగిలిపోయే గడ్డి, అవశేషాలను తగలబెట్టడం సాధారణంగా కనిపిస్తున్నప్పటికీ, ఇది నేల ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని తెలిపారు. కాల్చివేత వల్ల నేలలోని సేంద్రియ కార్బన్ నశించి నేల సారవంతత తగ్గిపోతుందని చెప్పారు.అలాగే ప్రయోజనకరమైన బ్యాక్టీరియా, శిలీంధ్రాలు, వానపాములు వంటి సూక్ష్మజీవులు అధిక ఉష్ణోగ్రతల కారణంగా నశిస్తాయని వివరించారు. నత్రజని, గంధకం వంటి ముఖ్య పోషకాలు వాతావరణంలో కలిసిపోవడంతో రైతులు రసాయన ఎరువులపై అధికంగా ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు.పంట అవశేషాల కాల్చివేత వల్ల నేల గట్టిపడటం, తేమ నిల్వ తగ్గిపోవడం, నీటి అవసరం పెరగడం వంటి సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా కార్బన్ డయాక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్ వంటి గ్రీన్ హౌస్ వాయువులు విడుదలై వాయు కాలుష్యానికి దారితీస్తాయని చెప్పారు.పంట వ్యర్థాలను కాల్చకుండా మల్చింగ్, కంపోస్టింగ్, మట్టిలో కలపడం, హ్యాపీ సీడర్ వినియోగం, బయో డీకంపోజర్ స్ప్రేలు వంటి సుస్థిర పద్ధతులను రైతులు అనుసరించాలని సూచించారు. దీని ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడి, పంట ఉత్పాదకత పెరుగుతుందని తెలిపారు.

# అక్రమంగా తరలుతున్న బెల్లం, పటిక పట్టివేత

- గుంటూరు టూ మహబూబాబాద్ ఇరువురు అరెస్ట్...కారు, సెల్ఫోన్ లు స్వాధీనం



**నేలకొండపల్లి,మే 27 ప్రజా జ్యోతి:** నాటు సారా తయారీ కి ఉపయోగించే ముడి సరుకు పదార్థాలను అక్రమంగా తరలిస్తుండుగా పట్టుకుని, ఇరువురు వ్యక్తులను కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నేలకొండపల్లి ఎక్సైజ్ సీఐ రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏపీ లోని గుంటూరు నుంచి తెలంగాణ లోని మహబూబాబాద్ జిల్లా కు అక్రమంగా సారా తయారీ కి ఉపయోగించే బెల్లం 500 కేజీల, 50 కేజీల పటిక లను కారులో తరలిస్తుండుగా... స్థానిక ఎక్సైజ్ పోలీసులు ముదిగొండ మండలం లోని 'వల్లభి గ్రామం వద్ద తనీఖీలు చేస్తున్న సందర్భంగా పట్టుబడ్డారు. మహబూబాబాద్ జిల్లా లోని పలు తండాలకు నాటు సారా తయారీ కి అవసరమైన ముడి సరుకు ను గుంటూరు నుంచి సరఫరా చేస్తున్నారు. కారు లో మహబూబాబాద్ జిల్లా కు చెందిన కర్లపాటి స్వామి, ఎస్.యాకూబ్ లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. కారు తో పాటు రెండు సెల్ఫోన్ లు స్వాధీనం చేసుకున్నారు.

# జననేత జనక్ ప్రసాద్ కు డాక్టరేట్

- సన్మానించిన సింగరేణి సత్తుపల్లి ఏరియా ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు



**సత్తుపల్లి మే27(ప్రజా జ్యోతి )** సింగరేణి కార్మికుల కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐ.ఎన్.టి.యు.సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ను ప్రభుత్వం డాక్టరేట్ తో సత్కరించడం సంతోషంగా ఉందని, సింగరేణి సత్తుపల్లి ఏరియా ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ బి. కోటేశ్వరరావు అన్నారు. జనక్ ప్రసాద్ ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంత రం ఆయన మాటడుతూ సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృ షి చేస్తూ, ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ బలోపేతానికి పోరాడే యోధుడు జనప్రసాద్ అన్నారు. ఆయన అధ్యక్షతన సింగరేణి సత్తుపల్లి ఏరియా పరిధిలోని కార్మికుల సమస్యలను సింగరేణి యాజమాన్యంతో చర్చించి త్వరితగతిన పరిష్కారమయ్యే దిశగా చర్యలు చేపడతామని కోటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సింగరేణి ఐ.ఎన్.టి.యు.సి నాయకులు ఇక్బాల్, మహేష్, మున్నా పాల్గొన్నారు.

# అన్నప్రాసద వేడుకలో పాల్గొన్న లకావత్ గిరిబాబు



**కారేపల్లి, మే 27, ప్రజా జ్యోతి:** సింగరేణి మండ లం తొడితలగూడెం గ్రామానికి చెందిన దొనకొం డ ప్రశాంత్ – నవ్య కుమారుడి అన్నప్రసాద వేడుక లు బుధవారం నిర్వహించారు. ఈ వేడుకలకు ము ఖ్య అతిథిగా వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబా బు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. తొడితలగూడెం స ర్పంచ్ బానోత్ ప్రియాంక కుమార్, వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సింగరేణి మండల మాజీ వైస్ ఎంపీపీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు రావూరి శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితేనే విజయానికి మార్గం ఏసిపి వసుంధర ఐపీఎస్



**సత్తుపల్లి మే27(ప్రజా జ్యోతి)**చదువుకు విలువ ఇస్తే భవిష్యత్తు అందంగా ఆవిష్కరించబడుతుంది. విద్య విజయానికి మార్గం.కష్టపడి చదివితేనే విజయం సాధ్యం అని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్,(ఐపిఎస్) అన్నారు. తెలంగాణ పాలీసెట్ ఎంట్రెన్స్ –2026లో 120/120 మార్కులతో రాష్ట్ర ప్రథమ స్థానం సాధించి సత్తుపల్లి ఖ్యాతిని రాష్ట్రస్థాయికి చాటిన స్థానిక విశ్వశాంతి విద్యాలయం విద్యార్థి ఎం.డి.మహబూబ్ అర్ఫాజ్ అలీ ని బుధవారం వసుంధర ప్రశంసించారు. పది తరాల పేదరికాన్ని ఒకే ఒక్క తరంలో పోగొట్టగల శక్తి చదువుకే ఉంది. చదువు మనిషిని సాధారణ స్థితి నుంచి ఉన్నత స్థితికి చేర్చుతుంది. విద్యతో పేదవాడు కూడా ధనవంతుడు కాగలడని అని పేర్కొన్నారు.విద్యార్థులు చిన్ననాటి నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని, సమయపాలన, క్రమశిక్షణతో చదివితే జీవితంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించగలరని సూచించారు. అర్ఫాజ్ అలీ సాధించిన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమనిఅభినందించారు. విశ్వశాంతి యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు, నరుకుళ్ల సత్యనారా యణ,విద్యార్థి తండ్రి అఫ్జల్ పాల్గొన్నారు.

## వడదెబ్బకు గురి కావద్దు

- రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్.



**కారేపల్లి, మే 27, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం తెలంగాణ రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్ సందర్శించి వైద్య అధికారి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ వేసవి కాలంలో వడదెబ్బకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు..త్రాగునీరును తీసుకుంటూ మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంకాలం నాలుగు గంటల వరకు ప్రయాణించవద్దని చూసించారు. సహజ సిద్ధంగా లభించే నీటిలో కొంత చక్కెర ఉప్పు కలిపి సేవిస్తే డిహైడ్రేషన్ కాకుండా ఉంటుందన్నారు. సీజనల్ లో లభించే పండ్లను తప్పనిసరిగా వినియోగిస్తే ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఎండలో వ్యాయామాలు చేయవద్దని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఇరువురి వైద్యాధికారులు ఉండాలనే సూచనను పరిశీలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వో రామారావు, అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ చందు నాయక్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వేణు మాధవ్, కారేపలి మండల వైద్యాధికారిబి.సురేష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మండల పరిధిలోని దేవాలయాలపై ప్రత్యేక సోషల్ ఆడిట్



**కారేపల్లి, మే 27, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని డి.డి.ఎన్ పరిధిలోని పలు దేవాలయాల్లో బుధవారం ప్రత్యేక సోషల్ ఆడిట్ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. దేవాలయాల నిర్వహణ, పూజా కార్యక్రమాలు, ఆస్తుల పరిరక్షణ వంటి అంశాలపై సమగ్రంగా పరిశీలనలు చేపట్టారు.ఈ సందర్భంగా దేవాలయాలకు ప్రతిరోజూ నియమిత పూజారులు హాజరవుతున్నారా, అదే పూజారులు విధులు నిర్వర్తిస్తున్నారా లేదా ఇతరులు పూజలు నిర్వహిస్తున్నారా అనే విషయాలను అధికారులు ఆరా తీశారు. అలాగే దేవాలయాల్లో జరుగుతున్న నిత్య పూజా కార్యక్రమాలు, భక్తులకు అందుతున్న సేవల వివరాలను సేకరించారు.దేవాలయాలకు సంబంధించిన భూములు, ఆస్తులు, ఆదాయ వనరులు తదితర వివరాలను నమోదు చేసారు .ప్రభుత్వ నిబంధనల మేరకు దేవాలయాల నిర్వహణ పారదర్శకంగా కొనసాగేందుకు ఈ సోషల్ ఆడిట్ ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొన్నారు.

# జిల్లా కార్యాలయంలో పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సమావేశం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**




జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన నిర్వహించనైనది.ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ కేంద్ర (బీ జె పి) ప్రభుత్వం దేశ వ్యాప్తంగా వారికి అనుకూలంగా ఉన్న ఓటర్లను లిస్ట్ లో ఉంచి అనుకూలంగా లేని వారిని ఓటర్ లిస్ట్ నుండి తొలగించటానికి చేపట్టిన ప్రక్రియ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అని అన్నారు.ఈ ప్రక్రియను తిప్పికొట్టటానికి కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి లో సమర్థులైన బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించాలని ఈ బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలన్నారు. జూన్ 30 వ తేదీ వరకు మండల కార్యవర్గ కమిటీలు, బూత్ కమిటీలు, గ్రామ కమిటీలు,అనుబంధ సంఘ కమిటీలు పూర్తి చేయాలని సూచించారు. పార్టీ అభివృద్ధికొరకు అందరినీ కలుపుకొని పనిచేయాలని, సామాజిక న్యాయం పాటించాలని, పార్టీ పరంగా ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి సమన్వయం చేయాలని అన్నారు,అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారుల ద్వారా సమస్యలను పరిష్కరించి పార్టీ అండగా ఉంటుందనే భరోసా కల్పించాలన్నారు.అదేవిధంగా ప్రతి నెల జిల్లా పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సమావేశం నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యులు మట్టా రాగమయి, వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని ముఖ్యంగా గ్రామాలలో నాయకులను సమన్వయ పరచి తద్వారా పార్టీ అభివృద్ధికి పాటు పడాలని కోరారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ పార్టీ కొరకు కష్టపడే కార్యకర్తలకు అండగా ఉండి, పార్టీ అభివృద్ధికి తోడ్పడే వారికి పార్టీలో అవకాశం కల్పిస్తామని అన్నారు,అన్ని వర్గాల నాయకులను కలుపుకొని పార్టీ అభివృద్ధికి పాటు పడాలని కోరారు. బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని బలపరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,శాసన సభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత, వైరా మున్సిపల్ చైర్మన్ కాపా చంద్రకళ, కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య,వేజండ్ల సాయి కుమార్, సయ్యద్ గౌస్, డాక్టర్ కాపా మురళి కృష్ణ,పుచ్చకాయల వీరభద్రం,బొడ్డు బొందయ్య, మొక్క శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ లు పాల్గొన్నారు.

## మదన్ లాల్ ఆశయాల సాధన కార్యకర్తల లక్ష్యం...బి ఆర్ఎస్ నేతలు



**కారేపల్లి,మే27, ప్రజా జ్యోతి :** ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిన దివంగత నేత వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ అని మండల బి ఆర్ఎస్ నేతలు, మాజీ జడ్పిటిసి లు ఉన్నం వీరేందర్, వాంకుడోత్ జగన్, జిల్లా మైనారిటీ నాయకులు ఎస్కే గౌస్ ఉద్దీన్ అన్నారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి బస్టాండ్ సెంటర్ వద్ద బుధవారం వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,దివంగత బాణోత్ మదన్‌లాల్ ప్రథమ వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను మరువలేనివి అన్నారు. అయన అకాల మృతి పార్టీ శ్రేణులకు తీరనిలోటని అన్నారు.ఆయన సూచించిన ని బద్దత,కచ్చితత్వం, ఆశయాలే ప్రధాన లక్ష్యంగా భావిస్తూ పార్టీ నియోజకవర్గంలో అభివృద్ధి పరుస్తూ ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ జిల్లా నాయకులు గౌసుద్దీన్, మాజీ జడ్పిటిసి ఉన్నం వీరేందర్, వాంకుడోత్ జగన్ నాయక్, మండల కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, తాతా వెంకన్న, డొంకెన రవీందర్,అబ్దుల్ వహీద్, ఎండి ఖలీల్ ఉల్లా ఖాన్, జుంకీలాల్,రామచంద్రయ్య,గంగరబోయిన మురళి, దానబోయిన సమ్మయ్య,చింతల సంపత్,పేర్ని వెంకటేశ్వర్లు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## దశ దిన కార్యక్రమానికి హాజరైన ఫోటోగ్రాఫర్ల

**రఘునాధపాలెం ప్రజా జ్యోతి**




ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సభ్యుడు రాంక్య తండా చిన్న ఇర్లపూడి గ్రామానికి చెందిన గుగులోత్ ప్రశాంత్, మరణం తీరనిలోటని ఫోటో గ్రాఫర్ సభ్యుడు తోటి ఫోటోగ్రాఫర్లు అన్నారు. ఫోటో& వీడియో గ్రాఫర్ యూనియన్ ట్రెజరర్ రామకృష్ణ మాజీ కుటుంబ భరోసా ఇంచార్జ్ హనుమంతరావు, మాజీ ట్రెజరి మంగీలాల్,వైస్ ప్రెసిడెంట్ రమేష్, పాపారావు సోజెంతారావు, రాజేష్, రాజా,దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన పూలమాలలు వేసి నివాళులర్పించి. కుటుంబానికి పరామర్శించడం జరిగింది.

## చెరువులో నీటి ని తీస్తే చర్యలు తప్పవు చెరువుల పై గస్తీ ఏర్పాటు చేశాం

- పోలీసులకు, మత్స్యశాఖ అధికారులకు ఫిర్యాదు.
- ఇరిగేషన్ డీఈఈ మన్మధరావు



**నేలకొండపల్లి, మే 27 ప్రజా జ్యోతి :**చెరువు లలో చేపల వేట కోసం నీటిని విడుదల చేస్తే చర్యలు తప్పవని నేలకొండపల్లి ఇరిగేషన్ డీఈఈ మనధ్మధ రావు హెచ్చరించారు. మండలం లోని మండ్రాజుపల్లి, నేలకొండపల్లి కట్టలమ్మ చెరువు నీటిని తరలించే విషయం పై ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదులు అందాయి. దీంతో బుధవారం చెరువు వద్ద కు వెళ్లి చెరువు నీటి విడుదల కోసం తీసిన యూటీలను తిరిగి బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...చెరువులలో నీటి ని అక్రమంగా తరలిస్తే సహించేది లేదని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా నీటిని తరలిస్తే వారి పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చెరువు నీటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందని పేర్కొన్నారు. మత్స్య సోసైటీ పాలకవర్గాలతో పాటు, స్థానిక రైతులు కూడ నీటిని కాపాడుకోవాలని సూచించారు. ఎక్కడైనా నీటిని అక్రమంగా తరలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. చెరువు నీటిని కాపాడేందుకు ఇరిగేషన్ సిబ్బందీ ని రాత్రి పూట గస్తీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చెరువులలో నీటిని తరలించకుండా రాత్రి, పగలు తమ సిబ్బంది కాపాలా కాస్తున్నారని పేర్కోన్నారు. చెరువులలో నీటి ని అక్రమంగా విడుదల చేస్తున్నారని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అదే విధంగా నీటిని విడుదల చేయకుండా సోసైటీ పాలకవర్గాల సభ్యులకు సూచనలు చేయాలని ఫిషరీష్అధికారులకు లేఖలు వ్రాసినట్లు తెలిపారు. తూముల మీద చేయ్యేస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఆయన వెంట ఇరిగేషన్ జేఈ లు నరేష్, మధీన, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మొదటి రోజు మహానాడు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**



స్వర్గీయ నందమూరి తారక రామారావు, జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని సప్తపది ఫంక్షన్ హాల్ లో మహానాడు మొదటి రోజు కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.టీడీపీ నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం,కూరపాటి వెంకటేశ్వర్లు,కాపా కృష్ణమోహన్,కేతినేని హరీష్,వనమా వాసు,కొండబాల కర్ణాకర్, లు ముందుగా టిడిపి కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలను వేసి నివాళులర్పించారు, అనంతరం మహానాడు ప్రాంగణం బైపాస్ రోడ్డులో గల సప్తపది ఫంక్షన్ హాల్ కి చేరుకొని పార్టీ జెండా ఆవిష్కరణ చేసి నివాళులర్పించి వర్చువల్ స్క్రీన్ పై మహానాడు కార్యక్రమం వీక్షించారు,అతిథులకు ఏర్పాటు చేసిన టీ, టిఫిన్,భోజనం, మజ్జిగ ప్యాకెట్లు,సాయంత్రం స్నాక్స్ అందజేసి మహానాడు పండుగను సంతోషంగా తొలి రోజు విజయవంతం చేశారు.రేపటి వివరాల సమాచారం మహానాడు కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఉదయం 8 గంటలకు జిల్లా కార్యాలయం చేరుకుని అనంతరం కోలాటాల మధ్య పాదయాత్రతో ఎన్టీఆర్ సర్కిల్ లో వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి 9 గంటలకు రెండో రోజు మహానాడు ప్రాంగణం సప్తపది ఫంక్షన్ హాల్ కి చేరుకుని వర్చువల్ ద్వారా సభ వీక్షించడం జరుగును కావున అభిమానులు నాయకులు కార్యకర్తలు పార్టీ కార్యాలయానికి హాజరై రెండవ రోజు మహానాడు విజయవంతం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో వడ్డేం విజయ్, మందడపు సుధాకర్, వాసిరెడ్డి భాస్కరరావు, మల్లెంపాటి అప్పారావు, శేఖర్ బాబు, గుత్తా సీతయ్య, తాత సుధాకర్, రావుట్ల సత్యనారాయణ, మీగడ రామారావు, రాజ రాజేశ్వరి, మేకల సత్యవతి, చలసాని ఝాన్సీ,రాణి,తాడిశెట్టి స్వాతి,మందపల్లి రజిని.తదితరులు ఉన్నారు.

## వివో ఏల సమస్యల పరిష్కరించాలి ఏఐటీయూసీ




**కల్లూరు మే 27: ప్రజా జ్యోతి** వివో ఎ ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ పరిధిలో పనిచేస్తున్న వివో ఏల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ తాసిల్దార్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించి ఆర్ ఐ వరప్రసాద్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వివో ఏల గౌరవ అధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ మండల సమాఖ్య కార్యాలయం ఎదుట గత పది రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మె సందర్భంగా గత 22 సంవత్సరాలుగా క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న వివోఏలకు నెలకు కేవలం 5000 రూపాయలు మాత్రమే ఇవ్వడం దారుణమని అన్నారు. వివో ఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం 26,000 అమలు చేయాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని సాధారణ, ప్రమాద ,బీమా సౌకర్యం 20 లక్షలు కల్పించాలని 58 జీవోను సవరించాలని, లేనిచో రాష్ట్రంలోని 18 వేల మంది తో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివోఏల సంఘం అధ్యక్షులు వేము నాగమణి, ఉపాధ్యక్షులు కే నీలవేణి, మల్లిక, రమాదేవి ,విజయలక్ష్మి , దేవమణి , వెంకట రావమ్మ, అరుణ, జ్యోతి, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## కళ్లకు గంతలు కట్టుకొని వివోఏ ల నిరసన



**ఎర్రుపాలెం పాలెం ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో ఐకెపి కార్యాలయం వద్ద వివోఏ ల ధర్నా బుధవారం 10వ రోజుకు చేరుకుంది మంగళవారం నిరసన కార్యక్రమంలో వివోఏ లు మోకాళ్ళపై కూర్చుని వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వివోఏలు మాట్లాడుతూ ప్రభుత్వం గత తొమ్మిది రోజులుగా మేము చేస్తున్న ఈ నిరసన కార్యక్రమానికి స్పందించకుండా మా పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ప్రభుత్వం వివోఏల ప్రాథమిక డిమాండ్లను పరిష్కరించాలని సత్వరమే పరిష్కార మార్గం చూపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివోఏల అధ్యక్షురాలు పగడాల కనకదుర్గ ఉపాధ్యక్షురాలు కొత్తపల్లి రాణి వెంకటేశ్వరమ్మజరీనా కమల సరోజిని ప్రశాంతి వరలక్ష్మి ఏడుకొండలు పద్మజ పద్మ నాగమణి హేమలత స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు, కస్టమర్లకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఛాయిస్ స్పోర్ట్స్ అధినేత జానీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ముస్లింల పవిత్ర పండుగ ఐన ఈద్–ఉల్–అజ్హా (బక్రీద్) పర్వదినాన్ని పురస్కరించుకుని "ఛాయిస్ స్పోర్ట్స్" ప్రోప్రైటర్ జానీ ప్రజలకు, తమ ప్రియమైన కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి, భక్తికి, కరుణకు ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న పేదలకు,అనాథలకు,అభాగ్యులకు సేవ చేయడం,ఆదుకోవడం ముస్లింలకు ఎంతో పుణ్యప్రదమని పవిత్ర ఖురాన్ బోధిస్తోందని ఆయన గుర్తుచేశారు. పండుగ రోజున మనతో పాటు సమాజంలోని నిరుపేదలు కూడా సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతోనే 'కుర్బానీ' ఇచ్చి, అందులో మూడో వంతు భాగాన్ని పేదలకు పంచడం ఈ పండుగ యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు.నిజమైన పండుగ అంటే కేవలం కొత్త బట్టలు వేసుకోవడం,పిండివంటలు తినడం మాత్రమే కాదు మన చుట్టూ ఉన్న అభాగ్యుల ఆకలి తీర్చి, వారి ముఖాల్లో ఆనందం చూడటమే నిజమైన పండుగ.జానీ (ప్రోప్రైటర్,ఛాయిస్ స్పోర్ట్స్) ప్రతి బక్రీద్ పర్వదినాన పేదలకు,అనాథలకు తన వంతు సహాయం చేయడంలో ముందుంటున్న జానీ , ఈ ఏడాది కూడా పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు.వ్యాపార రంగంలోనే కాకుండా,సామాజిక సేవలోనూ నిరంతరం ముందుంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.ఈ పవిత్ర పండుగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలను,శాంతి సౌభాగ్యాలను నింపాలని,కులమతాలకు అతీతంగా అందరూ సోదరభావంతో మెలగాలని ఆయన ఆకాంక్షించారు.

## పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం కమల్ పాషా

- **అభివృద్ధి పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు**





**సత్తుపల్లి మే27(ప్రజా జ్యోతి )** పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ భాష అన్నారు. బుధవారం పట్టణంలోని వార్డులో జరుగుతున్న9వ వార్డు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని,పనుల విషయంలో రాజీ పడకుండా ఖచ్చితంగా పనిచేయాలని, నాణ్యత లోపించవద్దని, ప్రజలు తమరి ఇష్టంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకున్నారు కాబట్టి,అభివృద్ధి ప్రధానంగా ప్రతి ఒక్కరూ పనిచేస్తున్నారని, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్,మంత్రులు అండదండలతో అభివృద్ధివైపు పరుగులు పెడుతుందని తెలిపారు. ఆయన వెంట జగన్నాథం శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## శభాష్ పోలీస్..

- **అక్కడ ఇక్కడ కాదు ఎక్కడైనా ఆపదలో పోలీస్ వారి అండ**
- **గాలి దుమారానికి రైల్వే ట్రాక్ పై పడ్డ వేప చెట్టును తొలగించిన పోలీస్ అన్నలు**



**మధిర ప్రజా జ్యోతి** మధిర టౌన్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్లు ప్రసాద్, మంగీలాల్ , ఎర్రుపాలెం కానిస్టేబుల్ నాగేశ్వరరావు విధులు ముగించుకుని మధిర నుండి ఖమ్మం పాసింజర్ లో ప్రయాణిస్తున్న సమయంలో థంసాలాపురం వద్ద కు ట్రైన్ సమయానికి పెద్ద గాలి దుమారం ఏర్పడగా ఈ గాలి దుమారానికి రైల్వే ట్రాక్ పై పెద్ద వేప చెట్టు పడిపోవడంతో ట్రైన్ ను ఆపిన డ్రైవర్ వేప చెట్టును తొలగించేందుకు రైల్వే సిబ్బంది లేకపోవడంతో ట్రైన్ డ్రైవర్ తోడుగా కానిస్టేబుల్ ప్రసాద్, మంగీలాల్, నాగేశ్వరరావు ఆ వేప చెట్టును తొలగించి క్లియర్ చేయడం జరిగింది. ఆపదలో ఉన్న సమయంలో ఎక్కడైనా పోలీసు వారి సహాయక చర్యలు ఇలా ఉంటాయని దానికి నిదర్శనం. మీరు పనితీరుకు శభాష్ అంటూ ప్రజల హర్షం వ్యక్తం చేశారు.

## మండలంలో వడదెబ్బతో ఇరువురు మృతి

- **మోటమర్రి గ్రామంలో దివ్యాంగురాలు, నారాయణపురం గ్రామంలో యువకుడు మృతి**





**బోనకల్, మే 27 (ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని నారాయణపురం, మోటమర్రి గ్రామాలకు చెందిన ఇరువురు వడదెబ్బతో మృతి చెందారు. మోటమర్రి గ్రా మానికి చెందిన దివ్యాంగురాలు అన్నేపాక రత్నకుమారి (37) మంగళవారం మధ్యాహ్న సమయంలో తన ఇంటి ముందు ఉన్న చెట్టు కింద కూర్చొని స్పృహ తప్పి పడిపోయింది . వెంటనే కుటుంబ సభ్యులు మధిర ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తీసుకెళ్లారు. అక్కడ వైద్య చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెం దింది. అదేవిధంగా నారాయణపురం గ్రామానికి చెందిన శ్రీరంగం గోపి (22) 6 నెలలగా ఖమ్మం నగరంలో నివాసము అంటూ పెయింటర్ గా పనిచేస్తున్నాడు. బుధవారం కూడా పెయింటర్ వర్క్ చేస్తూ వడదెబ్బతో కుప్పకూలిపోయాడు. వెంటనే స్థానికులు ఖమ్మంలోనే ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి వివాహం కాలేదు. కుటుంబ సభ్యులు మృతదేహాన్ని నారాయణపురం తీసుకువచ్చి దహన సంస్కారాలు నిర్వహించారు. మండలంలో వీరు ఇరువురు వడ దెబ్బతో చనిపోవడంతో వారి కుటుంబాలలో విషాదఛాయలు అనుముకున్నాయి.

## ప్రజలందరికీ బక్రీద్ శుభాకాంక్షలు సిటీ మైనార్టీ అధ్యక్షులు అబ్బాస్ బేగ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు,ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ సిటీ మైనార్టీ అధ్యక్షులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అబ్జర్వర్ అబ్బాస్ బేగ్ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.ముస్లింలు జరుపుకునే అత్యంత పవిత్రమైన పండుగలలో బక్రీద్ పండుగ ఒకటని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు.త్యాగానికి, భక్తికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ రోజున ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలని ఆయన ఆకాంక్షించారు.పేదలకు,అభాగ్యులకు అండగా నిలవడమే పండుగ యొక్క అసలైన పరమార్థమని అబ్బాస్ బేగ్ పేర్కొన్నారు. ఇందులో భాగంగానే,ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడాది కూడా తన వంతుగా పేద ప్రజలకు సహాయం చేయడంలో ముందుంటానని ఆయన స్పష్టం చేశారు. సమాజంలో ఉన్న నిరుపేదల ముఖాల్లో ఆనందం చూడటమే తన లక్ష్యమని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ పండుగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు,ఐశ్వర్యాన్ని నింపాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు.చివరగా, ముస్లిం సోదరులందరూ ఈ బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో, సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని అబ్బాస్ బేగ్ పిలుపునిచ్చారు.